# పాలకుర్తి వాణి

మన పల్లె.. మన ముచ్చట్లు



**WANTED** విలేకరులు కావలెను

పాలకుర్తి వాణి దినపత్రికలో పనిచేయుటకు జిల్లా స్టాఫర్లు, మండల విలేకరులు కావలెను. తెలుగు భాషపై పట్టు, ప్రజా సమస్యలు, సమకాలీన రాజకీయాలపై అవగాహన ఉండి.. రాయగల వారికి ఇదే మా ఆహ్వానం..

9866366702, 9963261745



సంపుటి : 01 | సంచిక : 95 | వరంగల్ | మంగళవారం, 23 డిసెంబర్ 2025 | పేజీలు : 03




## యాప్ తో యూరియా బుక్ చేసుకోండి

**జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్**

**పాలకుర్తి వాణి, జనగామ:** రైతులకు యూరియా ఎరువుల పంపిణీని మరింత పారదర్శకంగా, సమర్థవంతంగా నిర్వహించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఎరువుల బుకింగ్ యాప్‌ను ప్రతి రైతు తప్పనిసరిగా వినియోగించాలని, వ్యవసాయ శాఖ అధికారులు క్షేత్ర స్థాయి లో రైతులకు అవగాహన కల్పించాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ సూచించారు. సోమవారం జనగాం పట్టణం లోని గ్రోమోర్ ఎరువుల దుకాణాన్ని కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేసి.. యూరియా యాప్ తో ఇప్పటి వరకు జరిగిన అమ్మకాలను సంబంధిత రిజిస్టర్ లో పరిశీలించారు. కలెక్టర్ మాట్లాడుతూ.. ప్రతీ డీలర్ యూరియా అమ్మకాల రిజిస్టర్ ని తప్పకుండ నిర్వహించాలని, అందులో ఈసారి కొత్తగా బుకింగ్ ఐడి అని ఒక కాలామ్ ని పెట్టి, దాని ద్వారా జరుగుతున్న అమ్మకాల కు సంబందించిన పూర్తి వివరాలను రిజిస్టర్ లో నమోదు చేయాలన్నారు. యూరియా ఎరువుల బుకింగ్ విధానం 12 దశలో ఉంటుందని సక్రమంగా నమోదు చేసుకోవాలన్నారు. జిల్లాలోని రైతులందరూ ఈ యాప్‌ను తప్పనిసరిగా వినియోగించాలని, ఎలాంటి సందేహాలున్నా సమీపంలోని వ్యవసాయ శాఖ అధికారులను సంప్రదించాలని సూచించారు. వ్యవసాయ శాఖ ADA అపర్ణ, టెక్నీకల్ AO శరత్ చంద్ర తదితరులు పాల్గొన్నారు.



## జనసంద్రంగా పాలకుర్తి చౌరస్తా

- బీఆర్ఎస్ సర్పంచ్ అభ్యర్థుల గెలుపు విజయయాత్ర
- పాల్గొన్న మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు




2 లో







# జనసంద్రంగా పాలకుర్తి చౌరస్తా

- **బీఆర్ఎస్ సర్పంచ్ అభ్యర్థుల గెలుపు విజయయాత్ర**
- **పాల్గొన్న మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు**

**పాలకుర్తి వాణి, పాలకుర్తి టౌన్ :** స్థానిక ఎన్నికల్లో టిఆర్ఎస్ దెబ్బకి పాలకుర్తి లో కాంగ్రెస్ పార్టీ బోర్లా పడిందని మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు ఆరోపించారు. రానున్న ఎన్నికల్లో పార్టీ గుర్తును చూసిన ప్రజలు ఈ కాంగ్రెస్ పార్టీని నామరూపాలు లేకుండా చేయటం ఖాయమన్నారు. పార్టీ బలపరిచి గెలుపొందిన సర్పంచ్ అభ్యర్థులతో ఆయన నియోజకవర్గ కేంద్రంలో సోమవారం విజయోత్సవ ప్రదర్శన నిర్వహించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అట్టర్ ఫ్లాప్.! , అధికార మదంతో అధికారులతో ఎన్ని ఇబ్బందులు పెట్టినా, ఎన్నో ప్రలోభాలకు గురి చేసినా! తట్టుకొని నిలబడి విజయం సాధించిన సర్పంచ్ ల పోరాట పటిమ అద్భుతమని



కొనియాడారు. చిన్న చిన్న ఓటు బ్యాంక్ ఉన్న గ్రామాలను బెదిరించి BRS సర్పంచ్ అభ్యర్థులను వాళ్ళ పార్టీ లో చేర్పించికొని గెలిచాం అని చెప్పుకుంటున్నారు, మేజర్ గ్రామాలన్నీ BRS వైపే ఉన్నాయని ఈ ఎలక్షన్లు నిరూపించాయన్నారు.





# పెద్దమడూరు గ్రామాన్ని ఆదర్శంగా తీర్చిదిద్దాలి

- **సర్పంచ్ వార్డు సభ్యులకు ఘనంగా సన్మానం**
- **బీఆర్ఎస్ జిల్లా నాయకుడు బబ్బురి శ్రీకాంత్ గౌడ్**

**పాలకుర్తి వాణి, దేవరుప్పుల :** జనగాం జిల్లా దేవరుప్పుల మండలం పెద్దమడుర్ గ్రామాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి పరిచి ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దాలని బి ఆర్ఎస్ జనగాం జిల్లా నాయకుడు బబ్బురి శ్రీకాంత్ గౌడ్ కోరారు. పెద్దమడూరు గ్రామపంచాయతీ కి నూతనంగా ఎన్నికైన సర్పంచ్, ఉప సర్పంచ్, వార్డు సభ్యులు ప్రమాణ స్వీకార కార్యక్రమంలో బిఆర్ఎస్ జిల్లా నాయకులు బబ్బూరి శ్రీకాంత్ గౌడ్ హాజరయ్యారు. గ్రామాభివృద్ధికి తన వంతు సహాయ సహకారాలు అందిస్తానని అన్నారు.అనంతరం సర్పంచి వార్డు సభ్యులను శాలువతో ఘనంగా సత్కరించారు.





# వీధిలైట్లకు రూ.10 వేలు అందజేత

- **వీఆర్ ట్రస్ట్ చైర్మన్ మోలుగురి ఉమారాణి యాకయ్య**

**పాలకుర్తి వాణి, పాలకుర్తి :** చెన్నూరు గ్రామంలో నూతనంగా ఎన్నికైన సర్పంచ్, వార్డు మెంబర్ల ప్రమాణస్వీకార కార్యక్రమం నిర్వహించారు. అనంతరం వీఆర్ ట్రస్ట్ చైర్మన్ మోలుగురి ఉమారాణి యాకయ్య గ్రామ అభివృద్ధి పట్ల తమ సేవాభావాన్ని చాటారు. వీధిలైట్ల ఏర్పాటు కోసం రూ.10,000 చెక్కును చెన్నూరు గ్రామ సర్పంచ్ శ్రీనివాస్ కు వారు అందజేశారు. ఉమారాణి యాకయ్య మాట్లాడుతూ.. గ్రామాల అభివృద్ధే తమ ట్రస్ట్ లక్ష్యమని, ముఖ్యంగా మౌలిక సదుపాయాల కల్పనలో భాగంగా వీధి లైట్ల ఏర్పాటు ఎంతో అవసరమని తెలిపారు. భవిష్యత్తులో కూడా చెన్నూరు గ్రామంలో మరిన్ని సేవా కార్యక్రమాలు చేపట్టేందుకు వీఆర్ ట్రస్ట్ సిద్ధంగా ఉంటుందని అన్నారు.

# ఘనంగా జాతీయ గణిత దినోత్సవ వేడుకలు



**పాలకుర్తి వాణి, స్టేషన్‌ఘన్‌పూర్ :** శ్రీ నివాస రామానుజన్ జన్మదినాన్ని పురస్కరించుకుని స్టేషన్ఘన్పూర్ మండలం తాటికొండ ఉన్నత పాఠశాలలో జాతీయ గణిత దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు ప్రదర్శించిన పలు గణిత నమూనాలు ఆకర్షణగా నిలిచాయి. విద్యార్థులందరూ ఉదయం నుంచి ఉత్సాహంగా గణిత వేడుకలో పాల్గొన్నారు. అనంతరం విద్యార్థులకు గణిత క్విజ్ నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు ప్రత్యేక శిక్షణ నిచ్చి గణిత నమూనాలను రూపొందించడంలో సహాయం అందించిన గణిత ఉపాధ్యాయులు రుద్ర, రంజిత్ కుమార్, అనసూయ ప్రధానోపాధ్యాయులు పెనుమాటి వెంకటేశ్వర్లు అభినందించారు. ఉత్తమ గణిత మోడల్స్ తయారుచేసిన విద్యార్థులకు బహుమతి అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు శ్రీనివాస్, సలావుద్దీన్, పీడీ గిరెడ్డి ప్రమోద్ రెడ్డి, సోమేశ్వరి, జగదీష్, రవి తదితరులు పాల్గొన్నారు.

# సర్పంచ్ల ఫోరం మండల అధ్యక్షుడిగా అంజనేయులు



**పాలకుర్తి వాణి, నర్మెట :** జనగాం జిల్లా నర్మెట సర్పంచ్ల ఫోరం మండలాధ్యక్షుడిగా బీఆర్ఎస్ పార్టీ బలపరిచిన వెల్దండ సర్పంచ్ కంతి అంజనేయులును సోమవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా మండల కమిటీని బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు చింతకింది సురేష్ ఆధ్వర్యంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మండల ఉపాధ్యక్షులుగా మల్కపేట సర్పంచ్ బానోత్ మహేందర్, హన్మంతాపూర్ సర్పంచ్ పండుగ జ్యోతి రమేష్, ప్రధాన కార్యదర్శిగా గుంటూరుపల్లి సర్పంచ్ బీరెడ్డి చెన్నపురెడ్డి, కోశాధికారిగా అమ్మపురం సర్పంచ్ బొలగాని రేఖ బాపురాజు, ముఖ్య సలహాదారులుగా ఆగాపేట సర్పంచ్ పగిడిపాటి రాజు, కార్యవర్గ సభ్యులుగా కన్నెబోయినగూడెం సర్పంచ్ బానోత్ రమేష్, మాన్సింగండా సర్పంచ్ భూక్య పద్మ రమేష్, డీసీ తండా సర్పంచ్ నున్సావత్ అరుణ సంతోష్, మచ్చుపహాడ్ సర్పంచ్ లింగాల హైమా రమేష్‌లను ఎన్నుకున్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ జిల్లా నాయకుడు పెద్ది రాజిరెడ్డి, మాజీ ఎంపీపీ తేజావత్ గోవర్ధన్, సర్పంచ్ల ఫోరం మాజీ అధ్యక్షుడు రామిని శివరాజ్, మాజీ మండల అధ్యక్షుడు నీరేటి సుధాకర్, జడ్పీ కోఆప్షన్ మాజీ సభ్యుడు ఎండీ గౌస్, నాయకులు ముప్పిడి ప్రతాప్, వెలంగిణిరెడ్డి, కంతి రాజలింగం, కుంటి రమేష్, ఇట్టబోయిన రమేష్, గుడికందుల నరహరి, విజయ్ తదితరులు పాల్గొన్నారు.

పాలకుర్తి వాణి | 3 | epaper.palakurthivani.com
మన పల్లె.. మన ముచ్చట్లు | మంగళవారం, 23 డిసెంబర్ 2025



# ప్రమాణ స్వీకారోత్సవంలో ఎమ్మెల్యే సందడి

- **ప్రజా పాలనలో ప్రత్యేకతను చాటుకోవాలని ఎమ్మెల్యే హితవు**
- **సందడిగా కాంగ్రెస్ నూతన సర్పంచుల ప్రమాణ స్వీకారోత్సవం**





**పాలకుర్తి వాణి, పాలకుర్తి :** నియోజకవర్గంలోని తొర్రూరు, పాలకుర్తి, దేవరుప్పుల, కొడకండ్ల, పెదవంగర, రాయపర్తి మండలాల్లో నూతన సర్పంచులతో పాటు పాలకవర్గ సభ్యుల ప్రమాణ స్వీకారోత్సవ మహోత్సవంలో ఎమ్మెల్యే యశస్విని రెడ్డి పాల్గొని సందడి చేశారు. సభ్యులను సత్కరించి పాలనలో ప్రత్యేక ముద్ర వేసుకోవాలని ఆమె కోరారు. పాలకుర్తి మండలం తీగారం సర్పంచ్ బేతి కుమారస్వామి, అలాగే నూతనంగా ఎన్నికైన వార్డు సభ్యుల ప్రమాణస్వీకారానికి ముఖ్య అతిథిగా పాల్గొని శుభాకాంక్షలు తెలిపారు. ఎమ్మెల్యే యశస్విని రెడ్డి మాట్లాడుతూ.. ప్రజలు కాంగ్రెస్ పార్టీపై, పార్టీ బలపరిచిన సర్పంచ్, వార్డు సభ్యులపై ఉంచిన అపార విశ్వాసానికి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. ప్రజల ఆశీర్వాదంతో బాధ్యతలు స్వీకరించిన సర్పంచులు గ్రామాభివృద్ధి, ప్రజా సేవనే పరమావధిగా తీసుకుని పని చేయాలని ఆకాంక్షించారు. సర్పంచ్‌తో పాటు వార్డు సభ్యులందరూ ఐక్యంగా, సమన్వయంతో పనిచేస్తేనే గ్రామం అన్ని రంగాల్లో వేగంగా అభివృద్ధి చెందుతుందని పేర్కొన్నారు. గ్రామంలో తాగునీటి సమస్యల శాశ్వత పరిష్కారం, అంతర్గత సీసీ రహదారుల అభివృద్ధి, డ్రైనేజీ వ్యవస్థ పటిష్టత, పారిశుద్ధ్యం, వీధి దీపాల ఏర్పాటు, పచ్చదనం పెంపొందించడం వంటి అంశాలకు అధిక ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. అలాగే విద్యా, వైద్య సదుపాయాల మెరుగుదలకు కాంగ్రెస్ ప్రభుత్వం సంపూర్ణ సహకారం అందిస్తుందని హామీ ఇచ్చారు.





# పెద్దవంగర సర్పంచ్ ప్రమాణస్వీకారం

**పాలకుర్తి వాణి, పెద్దవంగర:** పెద్దవంగర గ్రామపంచాయతీ నూతన సర్పంచ్ ప్రమాణస్వీకారం గ్రామ పంచాయతీ ఆవరణలో నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ బలపరిచి 429 ఓట్ల మెజార్టీతో గెలిచి ప్రమాణ స్వీకారం చేసిన ముద్దసాని పారిజాత కాంగ్రెస్ పార్టీ మండల పార్టీ అధ్యక్షుడు సురేష్ దంపతులను కాంగ్రెస్ సేవాదళ్ మహబూబాద్ జిల్లా అధ్యక్షులు ఎడవెల్లి భూపాలరెడ్డి ఘనంగా సన్మానించారు. నాయకులు మాట్లాడుతూ గ్రామ అభివృద్ధికి నూతన సర్పంచ్ పారిజాతం నాయకత్వం మరింత ఉపయోగపడాలని వారి నాయకత్వంలో కాంగ్రెస్ పార్టీ మరింత అభివృద్ధి చెందాలని, పేద బడుగు బలహీన వర్గాలకు కాంగ్రెస్ పార్టీ పథకాలు అందాలని ఆకాంక్షించారు. అన్నపురం కిషోర్, ముద్దసాని హరి తదితరులు పాల్గొన్నారు.



# విద్యార్థులకు బ్యాగులు, స్టేషనరీ పంపిణీ

**పాలకుర్తి వాణి, పెద్దవంగర:** ప్రతి ఒక్కరూ సేవా దృక్పథంతో కలిగి ఉండాలని సర్పంచ్ శ్యాంసుందర్ రెడ్డి అన్నారు. సోమవారం మండలంలోని పోచారం గ్రామంలో ప్రాథమిక పాఠశాలలో భానోత్ సురేందర్ నాయక్ ఆర్థిక సహకారంతో విద్యార్థులకు టీషర్ట్స్, లయన్స్ క్లబ్ సహకారంతో స్కూల్ బ్యాగులు నోట్ బుక్స్ అందించారు. ఈ కార్యక్రమంలో కాంప్లెక్స్ హెచ్ఎం విజయ్ కుమార్, ఉప సర్పంచ్ సీతారామ్ నాయక్, బానోత్ వెంకన్న, మద్దెల యకన్న, కరుణాకర్,శంకర్, శ్రీను, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు సైకిళ్ల అందజేత

**పాలకుర్తి వాణి, పాలకుర్తి:** జనగామ జిల్లా పాలకుర్తి మండలం మల్లంపల్లి గ్రామంలో జెడ్పిహెచ్ఎస్ పాఠశాలల విద్యార్థులకు ఓ క్లబ్ చేయూతనందించింది. దూర ప్రాంతం నుండి వచ్చే బాలికలకు రోటరీ క్లబ్ ఆఫ్ వరంగల్ తరపున 6,000 రూపాయల విలువగల 11 సైకిళ్లను ప్రధానోపాధ్యాయులు ప్రవీణ్ కుమార్ ఆధ్వర్యంలో పంపిణీ చేశారు చేశారు. కార్యక్రమంలో రొటీరియన్స్ శివప్రసాద్, ఎల్లరాజు, సుధాకర్, రమేష్, శ్రీకాంత్, మదన్ గార్లతో పాటు గ్రామ సర్పంచ్ పోశాల వెంకన్న పాల్గొన్నారు.



Printed and Published by **DHEERAVATH SREENU NAIK** on behalf of DHEERAVATH SREENU NAIK, Printed at SHASHI PRINTING PRESS Flat No.58675/9/6, Ashok Nagar, Kamareddy, Tela gana, 503111., Published at 4-109/3, Palakurthy, Jangaon District. Telangana , 506252, editor DHEERAVATH SREENU NAIK. Ph : **9866366702**, RNI: TGTEL/25/A2341